REG No M. 2195

REG. No. N 45

The First Telgu Bi-weekly in Andhra Desa, The only Telugu News Paper for H E H The Nizam's Dominions, (Hyderabad Dn)

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁబడును

హైదరాబాదు—దక్కను

1-2119

GOLKONDA PATRIKA.

సంపుటము ౫ ప్రమోదూతనామ సంవత్సర జ్యేష్ఠ శు॥ ౧౧ శనివారము (7-6-30 సంచిక ౬

Brako Pills Chicacole city.

బ్రేక్ పిల్సు

ముసలివాండ్రను యౌవన వంతులుగా జేయును

చెడిపోయిన వీర్యమును గట్టి పరచును, ఎక్కువ నేపు బలమును కలుగజేసి సంసార సౌఖ్యమునకు అవకాశ మిచ్చును. [illegible] ఎటువంటి సుఖసంబంధమైన వ్యాధులైనను జేరజాలవు. ౧ గంటలో వీని అద్భుత సంభోగశక్తి [illegible] స్త్రీపురుషులను [illegible] [illegible] గంధ కాదులు కలిగిలు లేదు.

౨౦ మాత్రలు గల సీసా రూపాయిలు ౧—౦—౦ ౬౦ మాత్రలు ౨—౦—౦.

వశీకర లేహ్యము

క్యాటలాగు ఇనాం

[illegible] సంభోగమునకు కొంత [illegible] [illegible] చేయును. [illegible] [illegible]

సిలంపకంటి [illegible]

[illegible]

పంచముల చరిత్ర

గ్రంథకర్త:—

శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య

[illegible] సరస్వతీ స్వాములు

వెల:—౬౪ పేజి ౬ అణాలు

పూర్వాచారులు, [illegible] చదువవలసిన గ్రంథము.

గ్రంథములు ౨౦౦౦ ప్రతులే ముద్రించినాము. మరల ముద్రించ వలసి లేదు. వెంటనే తెప్పించుకొనుడు.

మేనేజరు
గోలకొండ పత్రిక
హైద్రాబాదు దక్కన్.

కావలెను

నిజాం రాష్ట్రము లోని ఆంధ్ర జిల్లాలలో పర్యటనము సల్పుచు విద్యా వైజ్ఞానిక విషయములం దుపన్యసించుటకు సమర్థుడైన ప్రచారకుడు కావలసియున్నాడు. ఉర్దూ తెనుగు రెండును బాగుగ వచ్చియుండవలెను. అభ్యర్థులు "కేంద్ర సంఘ కార్యదర్శి, ఆంధ్రకుటీరము, రెసిడెన్సీ బజారు, హైదరాబాదు" అను చిరునామాకు దరఖాస్తులు పంపుకొనవలెను.

జిందా తిలస్మాత్

౧౦౦ రూపాయిలు ఇనాము [illegible] వ్యాధుల కుపయోగ పడదని చూపిన వారికి [illegible] రూపాయిలు బహుమానముగా యివ్వగలము. [illegible] కలరా, జ్వరము, దగ్గు, ఉబ్బసము, [illegible], వాయువిషయము తెలుపబడు యున్న [illegible] వ్యాధులను కుదుర్చును. వెల సం॥ ౧ టికి ౯॥ ౧, నం॥ ౨ అ॥ ౮, నం॥ ౩ అ॥ ౪.

నోటు:—చాలమంది [illegible] చేయుచున్నారు. కనుక కొనునపుడు [illegible] నంబరు ౨౨౨ ను ప్రభుత్వమువారి [illegible] కొనవలయును.

టెలిఫోన్ ౬౦౧

కార్ఖాన జిందా తిలస్మాత్

Zinda Tilasmath. [illegible], హైద్రాబాదు (దక్కన్)

మా వద్ద హార్మోనియములు క్యామరాలు గడియారములు, గ్రామఫోనులు, రికార్డులు, తదితర వస్తువులు, ఫొటోగ్రాఫ్ సామానులు మొదలగునవి బొంబాయి ధరలకే లభించును.

వి. పి. [illegible] పంపుదుము.

వలయు వారికి

బి. జి. చిపల్‌గీకర్
గౌలిగూడెం

పుత్లీబౌలి
హైద్రాబాదు

TO LET

మహాత్ముని లేఖ

యెరవాడ జైలునుండి వ్రాసిన ప్రథమ లేఖ

అనురాగ తరంగములు

“గాంధీమహాత్ముని కడనుండి వచ్చిన పెద్ద లేఖనందికొనిన నాడాదివారమున సబర్మతీ ఆశ్రమమున నానందమునకు మేరలేదు. వియోగ దుఃఖము ననుభవించుచున్న యాశ్రమవాసుల కిట్టి హృదయతాపోపశమనమగు లేఖను గాంధీ మహాత్ముడు వ్రాయుటకు అధికారులు అంగీకరించిరి. మహాత్ముని క్షేమవార్త విని యానందించు కుతూహలము మున్నవారు యావద్భారతదేశమున నేగాక ఖండాంతరమున గూడ ననేకు లుండుటచేత నీ లేఖయందలి యనురాగ తరంగముల పత్రికాముఖముల బ్రచురింపజేసి యందరతో గలిసి యానందించుట మంచిదిగదా” యని మీరాబాయి యను స్లేడుకన్యగారు యంగ్ ఇండియా పత్రికలో వ్రాసి యీదిగువ లేఖను బ్రచురించిరి.

మీరాబాయిగారికి లేఖ

ప్రేమాస్పదకు:— చెరసాలనుండి నేను వ్రాసిన లేఖలో నిద్దియే మొదటిది. ఇదియు నా మౌనదినమున వ్రాసినయది. నేను చాల సుఖముగ నుండి యున్ని దినముల నుండియు నెనరకు లెట్టియుంచిన పరిపూర్ణ విశ్రాంతి నందుచున్నాను. రాత్రులు చల్లగ నుండుటవలనను, అధికారులు నన్ను బయట పరుండ నిచ్చినందువలనను నాకు రాత్రులు చక్కగ నిద్ర పట్టుచున్నది. ఆహారవిషయమై నేను చేసిన మార్పులను గూర్చి నేనాశ్రమ వాసులందరికి వ్రాసిన లేఖవలన తెలియ నగును.

మహోత్తమాలోచనతో మీరు పంపిన రాటమును జాగ్రత్తగా దానితో కట్టిన భాగములును నాకపరిమితానంద దాయకము లయ్యెను. మీరు పంపించిన దూదేకుల విల్లు మిత్రులు హారకపై చిరవని సూపరింటెండెంటుగారు చెప్పిరి. కాని మీరు కావలసినవన్ని యేకులను పంపియున్నారు. గాన దానితో నిప్పుడంత యవసరము లేదు.

పుస్తకములను బంపినవారెవరో నాకు తెలియదు కాని నాకు కావలసిన పుస్తకములవి గావు........ఆయిన నీపొరపాటు వలన ప్రమాద మేమియు లేదు. ఇంతవరకు నేనిప్పుడు పుస్తకముల ప్రసక్తి పెట్టుకొనలేదు. తక్లీ మీద నేను తొందరగా నూలు తీయలేకున్నానని తెలిసికొంటిని గాన నాకిప్పుడున్న వ్యవధి నంతయు తక్లీమీదనే వినియోగించుచున్నాను గంటకు 30 చుట్లుగూడ తీయలేకున్నాను. మొదటినాడు 2 గంటలలో ౧౬౦ చుట్లు తీయుటకు చెమ్మటలు గ్రక్కితిని ఇంతకన్న త్వరగా ఎవరు సహాయమును తెలిసికొన వలయును. కాబట్టియే పుస్తకముల కిప్పుడంత తొందర లేదు.

చెరసాల యధికారు లందరును నన్ను అదరముతో సదయులయి చూచుచున్నారు.

యెరవాడ, ౧౧—౫—౩౦ “బాపు”

క. తా. ఆశ్రమమునుండి మీరు వ్రాసిన జాబులు నాకందుట కవకాశ మున్నదని నమ్ముచున్నాను. ఆశ్రమ వార్తలతో మీరు నాకు కమ్ము నంముకలిపి పంపుచుండ వలెను.

సమిష్టి లేఖ

ఆశ్రమ వాసులందరికని గాంధీ మహాత్ముడు వ్రాసిన సమిష్టి లేఖ యిట్లున్నది.

దినచర్య

“నా యారోగ్యము చాల చక్కగ నున్నది ఆశ్రమమునందువలెనే నేనుదయము నిద్రనుండి మేల్కొనుచు మన యాచారము ప్రకారము తెల్లవారుజామున గీతాధ్యాయములను చదువుట కనుకూలమగునట్లు నాకొక దీపమునుగూడ నిచ్చియున్నారు. ఇన్ని దినములు నేనందిన యలసట నుండి మెల్లమెల్లగ తేరుకొనుచున్నాను. ప్రతిదినమును ఉదయము ౨ గంటలప్పుడును మధ్యాహ్నము ౧-౨ గంటలప్పుడును విశ్రాంతి నందుచున్నాను కొట్టి పగలు రెండుమూడు గంటలు నిద్రబోవుట కవకాశము కలుగుచున్నది.

ఆహార నియమము

ప్రస్థానములో నారింజపండ్లను తినుట మానియుంటినిగదా! మరల నిపుడు నారింజ పండ్లను తినుట కారంభించితిని. మొదటి దినమున పచ్చి మేకపాలను తీసికొంటిని. ఇప్పుడు నల్లె పచ్చి మేక పాలనే తీసికొనుచున్నాను. ఇప్పుడు రోజునకు మూడు సేరులు పాలను త్రాగుచున్నాను. దీనిని కొంత తగ్గించవలయును లేదా పెరుగా కొంత తినుచుండవలయునని యనుకొనుచున్నాను. ఉదయములనుగూడ నేను చన్నీళ్లనే తీసికొనుచున్నాను నీరు కాచుకొనుటకు కావలసిన సమసాయము లున్నవి. గాని చన్నీళ్లలో దేహపోషణము సాధ్యమైనప్పుడు వేడి చేసికొనవలసిన యవసర మేమున్నది. తేనెను తీసికొనుట మానితిని. శీతలోదకమునే స్నానము చేయుచుంటిని గాని నిన్నటి (11-5-30) నుండి వెచ్చగ నున్నజలమునే వాడుచేయుచున్నాను మేకను నాయొద్దనే పితుకుచున్నారు గాని పాల స్వచ్ఛతను గూర్చి సంశయింప పనిలేదు. పచ్చి పాలవలన గుణము కానరాకుండిన యెడల పాలు కాచించియే త్రాగుదును.

ఇతర సదుపాయములు

పాత్రముల శుభ్రముచేయుట మొదలగు పనులను చూచుటకు నాకొక సేవకు నొసంగిరి. నేను ద్రాక్షా కర్జూరములను గూడ తినుచున్నాను. నా యాహార విధానమును గురించి మీరు చింతించవలసిన పనిలేదు.

లవణ ఫలాదుల నంపుట

లవణ ఫలాదుల నంపు నుద్దేశముండిన మిత్రులనుగూర్చి “ఈ దినములలో నితరులను గూర్చి యనవసరముగ శ్రద్ధనంపుట కవకాశము లేదు ఉండదగదు. మనము దరిద్రులము అనవసర వ్యయములకు మనకు ద్రవ్యము లేదు ఉండదగదు” అని వ్రాసెను.

నూలు వడకుట

రాట్నము వడకుట క్రమముగ జరుగుచున్నది. దినము నకు ౨౦౦ గజముల తయారుచేయగలుగుచున్నాను. జైలులోనికి వచ్చినంతవరకు తక్లీ మీద నెంత తొందరగా వడకుచుంటినో గ్రహింపజాలకుంటిని.

తక్లీమీద వడకుటకు శ్రద్ధ కలిగింపవలెను వార్ధాలో కొందరు తక్లీమీద అరగంటకు ౨౦౦ చుట్లు నూలు తీయుచున్నారు. అక్కడివారిలో బాగా తీయగలవారు ఎంతెంత నూలు తీయుచున్నారో నాకు తెల్పుదురు గాక.

కస్తూరీబాయి గారికి

నా యరెస్టుకు ముందే నిన్నును ఇతర సోదరీమణులను చూడజాలియుంట చాల అదృష్టమే మీతో నా బసవరకును నేనప్పుడు రాగలుగుట చాల సంతోషప్రదము. అక్కడ నుండి వర్షము వలెనే భగవంతుని యనుగ్రహము లవారిగ మనపై కురియును గాక.

మీరెవ్వరు నధైర్యపడవలసిన యగత్యము లేదు: సోదరీమణులు ప్రార్థనా గీతములను చక్కని యాలోచనతో మూర్చిరి ప్రతి యుదయమును తదేక ధ్యానముతో వానిని పఠించు చుందురని తలంతును.

దేవదాసు గాంధి గారికి

నీవెచ్చట నున్నావో తెలియదు కాని మనలను నాపాఠముటకు దగినంత దున్నాడు గాన నొకరికై యొకరు వేదననంద పనిలేదు.

చిరుతలకు

ఇతరుల కనేకులకు ఒక్కొక్క మాట వ్రాసెను. అందు గాంధీజీ పెంపుడు కూతురగు లక్ష్మియను (అస్పృశ్య) బాలికయు, ఆశ్రమమునందలి యాడుపిల్లలును చిరుతలును గలరు.

మహాశక్తివంతములయి సామ్రాజ్యములను తారుమారు చేయజాలు రాజద్రోహ ప్రేరితములగు వ్యాసముల వ్రాయజాలిన మహాత్ముడు స్వల్పమధురములగు పసిపాపల జాబులకుగూడ వ్రాయ వలయునని తెలుపుట కొకభాగము సంపూర్ణముగ ప్రచురించిరి.

చిరంజీవి కిశోరములారా, సాధారణ పక్షులు రెక్కలులేక యెగురజాలవు. రెక్కలుండిన యంతనే యెగురగలుగుదురు. కాని రెక్కలు లేకుండ నీ రెగురగలిగిన యెడల కష్టములనబోయుండిను. ఏవిధముగా చేయవచ్చునో నే చెప్పెదను వినుడు.

నాకు రెక్కలు లేవుగదా! కాని ప్రతిదినము నానా యాలోచనతో మీయొద్దకు వచ్చుచుందును. ఇదిగో ఇక్కడ విమలయున్నది ఇక్కడ హరి, ఇక్కడ ధర్మకుమారు: మీరుకూడ మీరు గూడ నాదగ్గరకు ఆలోచనవలన రాగలుగుదురు.

ఆలోచన యెట్లు చేయవలయునో తెలిసిన వారిక గురువుగారక్కరలేదు గురువు మనను దారి చూపగలుగును గాని యాలోచించుటకు శక్తి నొసగజాలడు. ఆలోచన మనలోనే యిమిడియున్నది. బుద్ధిమంతులకు మంచియాలోచన లుండును. ప్రభుభాయిగారి సాయంప్రార్థనలలో నెవరు సరిగా ప్రార్థనము సల్పుటలేదో నాకు చెప్పుడు.

అందరకు సంతకములు చేసి నాకొక లేఖను వ్రాయుడు. సంతకము చేయజాలనివారు గురుతుపెట్టుడు.

ఆశీర్వచనములు.

యరవాడమందిరము. “బాపు”

మౌనదినము.

ఆత్మశక్తి గలవారలయందట్లు ప్రేమ వికాసము కాంతి ప్రభావమును వెల్లడిచేయును. మహాత్ముని నిశ్చలమగు విశ్వాసమే మాకందరకును మార్గదర్శకముగ నుండును గాక.

(మీరా)

నా కాకినాడ అనుభవములు

(ఒక సత్యాగ్రహి)

స్వగ్రామమునుండి కాకినాడకు వచ్చితివ్వను అచ్చటి అనుభవములు పత్రిక ద్వారా ప్రకటించినయెడల కొందరు నా మిత్రులు కోరినందున కొన్ని విషయముల క్రింద పొందుపరచినాను

నేను కాకినాడకు వెళ్లగానే నన్ను వాలంటీరుగా అంగీకరించిరి. వాలంటీర్లు సందరిపు డొక స్థలములో బసచేసి యున్నారు. స్థలము విశాలముగా యున్నది. దానికే సత్యాగ్రహ శిబిరమనియెదరు. శిబిరము మందరి భాగములో ఎప్పుడును ఒక జాతీయ పతాకము [National flag] ఎగురు చుండును. ఈ పతాకమును ప్రజలు, వాలంటీర్లు బహు గౌరవముగా జూచెదరు. వాలంటీర్లు దానిని ఉదయమునను, సాయంత్రమునను, భక్తిపూర్వకముగా వందన [Salute] మాచరించెదరు. ప్రస్తుతము వాలంటీర్లు జేయుచున్న పని పికెటింగు మాత్రమే, పికెటింగు ప్రతి దినము ప్రొద్దున పది ఘంటలకు ఆరంభింపబడి రాత్రి తొమ్మిది ఘంటలకు విరమింపబడును. పోలీసు వారిప్పుడు వాలంటీర్లు జేయు కార్యమునందేమియు క్షోభము కలిగించు కొనకము తేదు. కల్లు సారాయి మొదలగు కొట్లు, పికెటింగు ఆరంభింప బడిన మొదటి రోజులలో కొంత కాఠిన్యము వాలంటీర్లపై జరిపిరి కాని యిప్పుడు మాత్రము వారు గూడ పోలీసు వారివలె కాఠిన్య రహితులై వారు వాలంటీర్లు తీవ్రమైన ఎండ వానలు లెక్క చేయక పికెటింగు పని ప్రథమముగా సాగించుచున్నారు. కాకినాడ పురములో కల్లు సారాయిలు త్రాగునది నాయ మాత్రా సత్కృత మైపోయినది. వాలంటీర్లకు, ఎండ వానలు విపరీతము చేతను ఎంతయో కష్టముగ నున్నను వారు జేయు కార్యముయొక్క ప్రాధాన్యత కలుగ వలయునని వారికి తెలిసి యున్నను, వారి ముఖ కమలముల యందలి సంతోషము, ఉత్సాహము, ప్రేమ ప్రవాదము కములను వికసింపజేయు చుండును.

ప్రజ లలో సంచలనము, ఈ సత్యాగ్రహము వలనను, నాయకుల నిర్బంధమువలనను, మిన్నంటి పోయినదనిన చెప్పిన దనిన అతి శయోక్తి కాజాలదు. ఖద్దరు కట్టెవారి సంఖ్య ఎంతయో హెచ్చినది. పురము ఖద్దరు మయమైనది. ఖద్దరుకు బాగా లేదని చెప్పవచ్చును. కాకినాడ తాలూకా యందలి గ్రామములలో సంచలనము ఏ విధముగ నున్న పరిగతి నా స్వానుభవముచే చెప్ప లేకపోయినను, గ్రామ వాసులలో కూడా స్వాతంత్ర్య వాంఛ ప్రబలినదని తెలియ వచ్చుచున్నది

వాలంటీరుల భోజన సౌకర్యములు ప్రశంసనీయముగా యుగు చున్నవి. వీరి భోజన సదుపాయము పురజనులుచితముగా పంపుచుందురు. యిప్పుడు బాహ్యముగా ఎంతయో భోజన పదార్థము మిగిలి యున్నవి. భోజన సదుపాయమంత చక్కగా నుండినని కొందరు నన్ను భయపెట్టుటచే నా స్వంత ఉపయోగమునకై కొంత డబ్బు తీసుక వెళ్లితిని కాని నా సదవహరింపబడిన విధమున సౌకర్యము లుండుటచే నాడబ్బును వెచ్చించ నవసరము కలుగలేదు. వాలంటీర్లకు ప్రొద్దున గోధుమ జావ నిచ్చెదరు. మరి పది ఘంటలకు భోజనము పెట్టుగలరు. సాయంత్రము నాలుగు ఘంటలకు ఫలహార మిచ్చెదరు. సాయంత్రము భోజనము యీ విధముగ ప్రతి దినము విందారగించిన విధముగనే యుండును.

ఖర్ఖు కుబూలియ్యతులు

మావద్ద నూతన విధముగ ప్లేటు మూల్కు పెద్ద కాగితములపై చక్కగా ముద్రించిన ఖర్ఖు కుబూలియ్యతులు విక్రయమునకు సిద్ధముగా నున్నవి, నూరు ప్రతులకు రు 3 లు మాత్రమే. మావద్ద ప్రతులు కోరువారు జవాబు తపాలు చీటి పంపవలెను.

గోలకొండ ప్రెస్,
హైదరాబాదు.

విలేఖకులు కావలెను.

ప్రతితాలూకా నుండియు మా పత్రికకు వార్తలు పంపుటకై విలేఖకులు కావలయును. అభిలాష కలవారు మాకు తమ విలాసము తెలుప గలరు.

సంపాదకుడు
గోలకొండ పత్రిక

రాజప్రతినిధిగారి రెండు క్రొత్త ఆర్డినెన్సులను చేయుట

(1) పన్నుల నిరాకరణమును, (2) ఉద్యోగుల బహిష్కారణమును (3) పికెటింగును నిరోధించుటకే ఈ ఆర్డినెన్సులు చేయబడెను

జూలైనెల మొదటి వారమున భారత శాసనసభ జరుగును

పన్నుల నిరాకరణమును గూర్చిన ఆర్డినెన్సు

ఈ ఆర్డినెన్సును గూర్చి రాజప్రతినిధి చేసిన ప్రకటన

రాజప్రతినిధిచేత క్రొత్తగా ఆమోదింపబడిన ఈ ఆర్డినెన్సులు నిన్నటి ప్రత్యేకపు గెజెటు (గజెట్ ఎక్స్ట్రార్డినరీ) లో ప్రకటింపబడెను.

అక్రమ ప్రోత్సాహమును గూర్చిన ఆర్డినెన్సు

"౧౯౩౦ అన్ లాఫుల్ ఇన్‌స్టిగేషన్ ఆర్డినెన్సు" అను పేరుగల యీ ఉత్తర్వు ప్రజలు చెల్లింపవలసిన కొన్ని పన్నులను గాని ప్రభుత్వమునకు చెల్లింపవలసిన వారికి ప్రోత్సాహములను చేయువారి ప్రయత్నములను నిరోధించుటకై ప్రకటింపబడినది.

భారత కాంగ్రెసు కార్యసంఘసభ

ఇటీవల అలహాబాదులో జరిగిన భారత కాంగ్రెసు కార్యసంఘసభలో "కొన్ని రాష్ట్రములలో కొన్ని ప్రత్యేక పన్నులను చెల్లింపకుండుటవలన పన్నుల నిరాకరణోద్యమమును ప్రారంభించుటకు తగిన సమయము వచ్చియున్నది" అనునొక తీర్మానము ఆమోదింపబడినది. ఈ తీర్మానము ఆమోదింపబడక పూర్వమే గుజరాతులో భూమిశిస్తును చెల్లింపకుండుటకొక ఉద్యమము ప్రారంభింపబడెను. ఇతర రాష్ట్రములలో కూడ భూమిశిస్తును యితర పన్నులను చెల్లింపవలసిన వారు వానిని చెల్లింపకుండ చేయుటకు ప్రయత్నములు జరుపబడెను. ఇప్పుడు భారత కాంగ్రెసు కార్యసంఘములో యీ తీర్మానము ఆమోదింపబడుటచేత యీ పన్నుల నిరాకరణోద్యమమును గూర్చి జనసామాన్యమునకు బోధించుట మొదలైన యీ పన్నుల నిరాకరణమును మరింత తీవ్రముగా కొనసాగించుటకు వారికి ప్రోత్సాహము కలుగును. [illegible] పన్నులను చెల్లింపకుండునట్లు చేయగలిగినచో ప్రభుత్వ [illegible] నివర్తి కలుగజేయుటకు వీలగును. ఇప్పుడు చెల్లింపబడుచున్న పన్నులు రాష్ట్రీయ ప్రభుత్వముల మూలాధారములై యున్నవి [illegible] ప్రభుత్వముయొక్క కార్య[illegible]లను సరిగా నిర్వహించుటకు యీ ఆదాయము అవసరమై రాష్ట్రీయ ప్రభుత్వములవారు ఆధారపడియున్నారు. గాన ప్రజలు ఈ పన్నులను చెల్లింపకుండినచో రాష్ట్రీయ ప్రభుత్వములకు ఆదాయము చాలా తగ్గిపోవును. ఈ ప్రయత్నములో కాంగ్రెసువారు కొంతవరకైన కార్యసిద్ధిని బడయ గలిగినచో ప్రస్తుతము రాష్ట్రీయ ప్రభుత్వములవారు ప్రజల మేలుకొరకు చేయుచున్న ప్రయత్నముల యొక్క లాభములను ప్రజలు కోల్పోవుటయే పన్నుల నిరాకరణముయొక్క మొదటి ఫలితమగును. దొరతనమునకు రావలసిన పన్నులను చెల్లించుటకు ప్రజలు నిరాకరించినచో ఏ దొరతనమువారును మిన్నకుండజాలరు. కావున రాష్ట్రీయ ప్రభుత్వములను ఇట్టిధిక్కారమును ఎదుర్కొనినచో పన్నులను రాబట్టుకొనుటకు వారికి చట్టము ప్రకారముగల సర్వాధికారములను వారు పూర్తిగా వినియోగింపక తప్పదు. అందువలన కూడ కాంగ్రెసువారి ప్రోత్సాహమువలన పన్నులను చెల్లించుటకు నిరాకరించు వారికే అధికముగు దురవస్థ సంభవించును. కావున ప్రభుత్వముయొక్క మేలుకొరకును కాంగ్రెసువారు ఎవరికి యిట్టి దుర్బోధనలను చేయుచుండిరో అట్టి ప్రజల మేలుకొరకును కూడ యీ ఉద్యమమును ప్రారంభమునందే అణచివేయుట యావశ్యకమైయున్నది. ఈ ఉద్యమము అతిదారుణమగు ఫలితములతో కూడి యుండుటచే దీనినణచివేయు ఆవశ్యకత పరమగు చున్నది. ఇప్పుడున్న చట్టములో పన్నులను చెల్లించుటకు నిరాకరించెడి వారిపైని తగినచర్య జరుపుటకు అవకాశముకలదు గాని, రాజకీయ కారణములచేత పన్నుల నియ్యవలసిన వారికి ప్రోత్సాహము చేయునట్టివారిపైనిగూడ చర్యజరుపుటకు యిప్పుడున్న చట్టములో అవకాశము లేదు.

ఈ విషయమును అన్నిటిని యిట్టియా ప్రభుత్వమును స్తంభింపజేయుట కుద్దేశింపబడిన ఉద్యమముపైని వెంటనే దృఢమైన చర్యజరుపుట ఆవశ్యకమగుటవలనను, యీ ఆర్డినెన్సును అమలులో పెట్టుటవసరమని నేను నిశ్చయించితిని.

ప్రజలు చెల్లింపవలసిన పన్నులను చెల్లింపవలదని వారికి దుర్బోధనలను చేసెడి వారిపైని కూడ తగిన చర్యజరుపుటకు రాష్ట్రీయ ప్రభుత్వములకు పూర్తియైన అవకాశము ఈ నిబంధన లభించినది.

వ్యవసాయపు భూమిపన్ను మున్నగు పన్నులు

ప్రస్తుతము కాంగ్రెసువారు నిరాకరింపవలెనని చెప్పు పన్నుల (ట్యాక్సు) పట్టికలో చేరకపోయినను అగ్రికల్చరల్ లాండు రెంటు మున్నగు వానినికూడ నిరాకరింపవలెనని వారు తెలిపియుండుటచేతను, పన్నుల నిరాకరణోద్యమము అమలులో పెట్టబడిన మొదట కొన్ని రాష్ట్రములలో ప్రజలు అట్టిపన్నులను కూడ నిరాకరించుట నిశ్చయమగుటవలనను, వ్యవసాయపు భూమిపన్ను మున్నగు ఇతరపన్నులను కూడ యీ ఆర్డినెన్సుక్రింద చేర్చుటయే మంచిదని నేను నిశ్చయించితిని.

ఈ ఆర్డినెన్సు దుర్వినియోగము చేయబడదు

ఈ ఆర్డినెన్సును ఇట్టి రాష్ట్రీయ ప్రభుత్వము వారు అమలులోనున్న భూమిశిస్తు పద్ధతిని ఎంతమాత్రమును రైతుల కిదివరకు కల్పించుచుండిన సదుపాయములను అనగా పన్నులను తగ్గించుట మొదలగునవి యిచ్చుట మున్నగు పద్ధతులుకూడ ఎంతమాత్రమును తొలగింపబడవు.

భూస్వాములు రైతులవలన పన్నులను రాబట్టుకొనుటకును, పన్నులను హెచ్చించుటకును యీ ఆర్డినెన్సు ప్రకారము రాష్ట్రీయ ప్రభుత్వములవారు భూస్వాములకు ఎట్టి సహాయమును చేయరు. ప్రభుత్వమును స్తంభింపచేయుట కుద్దేశింపబడిన రాజకీయోద్యమమువారు పన్నులను చెల్లింపవలదని ప్రజలకు బోధింప దలచిరి. వారి ప్రయత్నము కొనసాగినచో సంఘముయొక్క ఆర్థిక నిర్మాణమునకు కంతకునుకూడ మహా అనర్థము కలుగును. కావున వారలు ప్రజలకు బోధించి పన్నుల నిరాకరణోద్యమము కొనసాగింపజేయకుండుటకు మాత్రమే యీ ఆర్డినెన్సు ప్రత్యేకముగా చేయబడినది. కాని కేవలము అంగనిమిత్తమే వినియోగింపబడును గాని మరెందులకు వినియోగింపబడదు. ప్రభుత్వ పెత్తనమును, శాంతి వృద్ధిని భంగపరచుటకు పంతము పట్టిన వారిని నిరోధింప గోరువారందరును కూడ యీ ఆర్డినెన్సును బలపరుప గలరు.

(సం|| ఇర్విన్,
వైస్రాయ్ అండ్ గవర్నర్ జనరల్.

* * * *

2. ప్రజలను భయపెట్టుటను పికెటింగును నిరోధించునట్టి ఉత్తర్వు

౧౯౩౦ ప్రివెన్షన్ ఆఫ్ ఇంటిమిడేషన్ ఆర్డినెన్సు

కొందరు ప్రజలను బెదరించి తమ కార్యములను సాధించుకొనుచుండుట వలన అట్టివానిని నిరోధించుటకే యీ ఆర్డినెన్సు చేయబడినది.

రాజప్రతినిధి ప్రకటన

ఈ దేశమున సత్యాగ్రహోద్యమము ప్రారంభింపబడినప్పటి నుండియును కాంగ్రెసువారు తమ ఆజ్ఞలను ప్రజలు కొనసాగించునట్లు చేయుటకుగాను పెక్కు విషయములలో పికెటింగు మున్నగు పద్ధతుల నవలంబించుచున్నారు. "పికెటింగు మున్నగు పద్ధతులను యింకను తీవ్రముగా అవలంబింపవలెను." అనునొక తీర్మానము యిటీవల అలహాబాదులో జరిగిన భారత కాంగ్రెసు సంఘసభలో ఆమోదింపబడెను. ఆ విషయములలో ప్రజల స్వాతంత్ర్యమును తీవ్రముగా భంగపరచెడి కీలక [illegible]మందు పెక్కు చోట్లలో పికెటింగు మున్నగు పద్ధతులు యీ మధ్య అవలంబింపబడుచున్నవని నా ప్రభుత్వమునకు తెలిసిన సమాచారములను బట్టి స్పష్టమగుచున్నది.

విదేశవస్త్రములను సారాలను బహిష్కరించుట

విదేశవస్త్రములను సారాలను బహిష్కరించవలెనని చేయుటకై ముఖ్యముగా పికెటింగును ప్రజలను భయపెట్టుట సాధించుట మున్నగు పద్ధతులను కూడ యిప్పుడు విస్తారముగా నవలంబించుచున్నారు. ఈ ఉద్దేశములతో స్వకముగమైన పద్ధతులను ఎవరైన అవలంబింప గోరినచో వారిని నిరోధించుట నా ప్రభుత్వముయొక్క సంకల్పము కర్తవ్యము నుద్దేశ్యము ఎంతమాత్రమును కాదు. భారతదేశమునందలి దేశీయ పరిశ్రమలు బాగుగా అభివృద్ధి నొందవలెననియే ప్రభుత్వమువారు కోరుచున్నారు. దేశీయ పరిశ్రమల నభివృద్ధి నొందించుటకు ప్రయత్నించెదరు. దేశమందు తయారైన వస్తువులనే ధరించవలెనని ప్రజలకు బోధించుటకు దేనియు అందరికి కూడ హక్కు కలదు. మద్యపానమును వదలివేయవలెనని బోధించెడివారి పైని గౌరవమే కలుగును గాని మరెట్టిభావమును లేదు. ఈ లక్ష్యములు ఉచితమైన లక్ష్యములు. వీనిని సాధింపగోరువారు ప్రజలకు నచ్చచెప్పి వారిని లోబరచుకొనుటకు బదులుగా వారిని భయపెట్టుట బెదరించుట మున్నగు ప్రయత్నములవలన ప్రజలు తమ అభిప్రాయములను వెల్లడించుటకు స్వేచ్ఛ లేకుండ చేయగోరుట మాత్రమే అక్రమము. ఇట్టి చేయుట ప్రజలకు భీతిల్ల చేయుటయే యగును. ఈ లక్ష్యములను నెరవేర్చగోరువారు యిట్టి అక్రమ పద్ధతుల నవలంబించుటచేత విదేశవస్త్రములు సారాలు మున్నగు వానిని అమ్మ గోరువారిని కొనగోరువారిని ప్రజలకు స్వాతంత్ర్యముగా కల్గియున్న హక్కులను కాపాడుట దొరతనమువారికి ముఖ్య కర్తవ్యమే యగును.

ప్రభుత్వోద్యోగులను బహిష్కరించుట

ప్రభుత్వోద్యోగులు తమ ఉద్యోగములకు రాజీనామా లిచ్చునటుల వారికి యొత్తిడి కలిగించుటకును, లేదా ప్రభుత్వోద్యోగులు తమ పనులను సరిగా నెరవేర్చకుండ చేయుటకును కూడ సత్యాగ్రహ ఉద్యమమును నిర్వహించువారు పెక్కు అక్రమ పద్ధతుల నవలంబించుచున్నారు.

అటుల రాజీనామాలియ్యనట్టియు, తమ పనిని సరిగా నిర్వర్తించుచున్నట్టియు, ప్రభుత్వోద్యోగులను లొంగదీయుటకు వివిధ విధములగు బాధలను వారికి కలిగించుచున్నారు. ప్రభుత్వోద్యోగులను, సాంఘికముగా గూడ బహిష్కరించుచున్నారు. దేశమునందు పెక్కు స్థలములలో ప్రభుత్వోద్యోగుల యిండ్లకడ పికెటింగ్ చేయబడుచున్నది. అట్టి ప్రభుత్వోద్యోగులకును వారి బంధువులకును ఆహారము దొరకకుండ చేయబడుచున్నది. వారి ప్రాణవిత్తములకు నష్టము కలిగింపబడుననియును, వారిని భయపెట్టుచు లేఖలు వ్రాయుచున్నారు. వారికి రావలసిన ఆహార పదార్థములు మున్నగు వానిని లభింపకుండ చేయుచున్నారు. వారు నివసించుటకు యిండ్లు దొరకకుండ చేయుచున్నారు. వారికి రాకపోకలకు బండ్లు మున్నగునవి దొరకకుండ చేయుచున్నారు. ఈ పద్ధతులు గుజరాతులో ప్రబలముగ వ్యాపించియున్నవి, కాని యితర రాష్ట్రములలో గూడ యీ పద్ధతులు అవలంబింపబడుచునే యున్నవి. సాధారణ పరిస్థితులలో ప్రజలు వీటిని బెదరించుటకు

చాల అరుదుగ జరుగుచుండును. దాని నణచి వేయుటకు మామూలు నిబంధనలే చాలును. అటులగాక యిపుడు పలు విధములుగా ప్రజలను బెదరించి లొంగదీయుటకు అసహాయోద్యమము వారు గట్టి యేర్పాటులను చేసియున్నారు ప్రభుత్వమును స్తంభింప చేయుటకు వారవలంబించుచున్న విధానములలోనిది యొక్క ముఖ్య విధానమై యున్నది కావున ప్రజల స్వాతంత్ర్యమునకు భంగకరమగు యీ అక్రమచర్యను అతి శీఘ్రముగను అతి శ్రేష్ఠముగను నణచి వేయుట ప్రభుత్వమునకు ముఖ్య కర్తవ్యమై యున్నది. అందువలన సత్యాగ్రహులు యీ రీతిగా ప్రజలను బాధింపకుండ చేసి ప్రజల నందరిని కాపాడుటకును, వారు ప్రభుత్వోద్యోగులను బహిష్కరింపకుండ చేయుటకును, ఆర్డినెన్సును అమలు జరుపుట అవసరమని నేను భావించితిని.

ఈ ఆర్డినెన్సు దుర్వినియోగము చేయబడదు

౧. దేశీయులకు పత్రికలకు మున్నగువానికి వ్యతిరేకించు అభిప్రాయముతో ఎవరైన ఒక అక్రమోద్యమమును ప్రారంభింప కోరినపుడు స్వతంత్రముగు వట్టి యేర్పాటును నిరోధించుటకును, దానికి చిక్కులు కలిగించుటకును, ౨. రాజకీయముతో సంబంధము లేనట్టి న్యాయమైన కార్మిక వివాద విషయములను యీ ఆర్డినెన్సు దుర్వినియోగము చేయబడదు. ప్రస్తుతము సత్యాగ్రహోద్యమ నాయకులు జరుపుచున్న కొన్ని అక్రమచర్యలను నిరోధించుటకు మాత్రమే యీ ఆర్డినెన్సు చేయబడినది.

ఈ అక్రమ ప్రయత్నములు విరమింపబడగానే యీ ఆర్డినెన్సు తొలగింపబడును. ఈ ఆర్డినెన్సుయొక్క అధికారమును వినియోగించవలసిన అవసరము [illegible] ఆ వట మాత్రమే ఉపయోగించుటకు తగినరీతిగానే యీ ఆర్డినెన్సు వ్రాయబడినది. విరోధస్థితిలో నుండు గాని సత్యాగ్రహము వలన యీ ఆర్డినెన్సును అమలు జరుపుట ముఖ్యావసరమని భారత ప్రభుత్వమునకు గట్టి నమ్మకము కలిగినచోగాని, ఏరాష్ట్రమునందుగాని, దీని నవలంబించుటకు అనుమతి [illegible] ఒక రాష్ట్రమునందు దీని నమలులో పెట్టినను అరాష్ట్రములో విభాగము లందు యీ ఆర్డినెన్సును అమలు జరుపుట ముఖ్యావసరమని రాష్ట్రీయ ప్రభుత్వములవారు భావించెదరో, విభాగములలో ప్రభుత్వోద్యోగుల బహిష్కరించుట, వారికి కష్టములు కలిగించుట మున్నగునవి తీవ్రముగా జరుగుచున్నట్లు రాష్ట్రీయ ప్రభుత్వమునకు గట్టి నమ్మకము గలుగునో ఆట్టి భాగములందు మాత్రమే యీ ఆర్డినెన్సు అమలు జరుపబడును. న్యాయమైన తమ పనులను నిరోధము లేకుండ జరుపుకొనగోరునట్టి ప్రజలను రక్షణము నొసంగుటకును ప్రభుత్వోద్యోగులకు కావలసిన సహాయములు వారికి లభింపకుండ బహిష్కరణము జరుపబడుచుండుటచే అట్టి ప్రభుత్వోద్యోగులను కాపాడుటకును రాష్ట్రీయ ప్రభుత్వములకు కావలసిన అధికారముల నిచ్చుటకును నా ముఖ్య కర్తవ్యమని నేను భావించుచున్నాను.

(సం॥ ఇర్విన్)

వైస్రాయ్ అండ్ గవర్నరు జనరల్.

[అ॥ ప్రె॥]

రెండు ఆర్డినెన్సులను బొంబాయి రాష్ట్రమున వెంటనే అమలులో పెట్టుట

ఈ రెండు ఆర్డినెన్సులు తక్షణమే బొంబాయి రాష్ట్రములో అమలులో పెట్టబడునని రాజప్రతినిధి ప్రకటించెను

(అ ప్రె)

ఈ ఆర్డినెన్సుల ముఖ్యోద్దేశము బ్రిటను దేశపు వర్తకసంఘములను తృప్తి పరచుటకే

సిమ్లా. మే ౩౦:— ఇంగ్లాండ్లో యిరుడియును బ్రిటను దేశపు వర్తక సంఘముల వారును ప్రోత్సాహ పరచుటవలననే రాజ ప్రతినిధి యీ రెండు ఆర్డినెన్సులను ప్రకటించెను. ప్రకటింపు చేయుట కేవలము ప్రకటింప బడెను పన్నుల నిరాకరణ ము ప్రభుత్వోద్యోగుల రాజభక్తిని భంగ పరచుటను అణచివేయుటకు గూడ ప్రత్యేకాధికారము యీయబడెను. నేడు జరిగిన రాజప్రతినిధి కార్యనిర్వాహక సంఘములోనే యీ ఆర్డినెన్సులు కడపటిసారి ఆమోదింపబడెను. జూలై నెలలో భారత శాసనసభ జరుప వలెనని గూడ యీ సభలోనే నిశ్చయింపబడెను. కాంగ్రెసు సంఘములు అక్రమసంఘములని ప్రకటింప దగునా లేక అలహాబాదులో యిటీవల జరిగిన భారత కాంగ్రెసు కార్యసంఘ సభలో ఆమోదింప బడిన విధానము అక్రమమని నిర్ధారణ చేయుదునా అను విషయమును గూర్చి చాలసేపు చర్చ జరిగిన పిమ్మటనే ప్రస్తుతమునకు యీ పద్ధతి అవలంబింప బడెను. వీని వలన క్లైవు స్ట్రీటులోను మాంచెస్టరులోను లాంకషైరులోను గలవారికి మనశ్శాంతి గలుగగలదు.

గాంధి టోపీని రివరెండు హాల్మ్సుగారు ప్రశంసించుట

అసిరికోలో హాల్మ్సుగారు గాంధిటోపీని ధరించుట

దేవుని కుమారుడు యిపుడు యిచటనే యుండగా మీరు దేవునిగూర్చియును దేవుని కుమారునిగూర్చియును అతడు మరల భూమిమీద నవతరించుట గూర్చియును యేల సంభాషించెదరు" అనిమాంయార్కులో కెర వీధిలో హాల్మ్సు యొపమ్యూనిటీ చర్చిలో జరిగిన సభలో హాల్మ్సుగారు డివిజనసభలో నొక్కి వక్కాణించిరి.

ఈ టోపి సిలువ క్రాసుతో సమానమయిన పవిత్రమయిన వస్తువు ఇది ఖద్దరుబట్టతో చేయబడెను. మరణమును అవమానమును యేసు క్రీస్తు కు కలిగించుటకు సూచనగా ప్రాచీన కాలము నందలి క్రైస్తవులు సిలువను ధరింప సాగిరి అటులనే పలు బలము ప్రజా పీడనము గాంధీజీ జయింప గలిగినదు [illegible] భారతీయు లిపుడు యీ ఖద్దరు టోపీలను ధరించుచున్నారు. సిలువ ప్రపంచము నందంతటను యెటుల వ్యాపించెనో అటులనే యీ గాంధి టోపి కూడ మేల వ్యాపించగూడదు. ఇపుడు ప్రపంచమునందు కోట్లకొలది ప్రజలు గాంధి మహాత్ముడే ఉద్ధారకుడని భావించుచున్నారు. క్రీస్తు అనంతరము విశ్వ సోదరత్వమును విస్తరింపజేయుటకు క్రీస్తు కన్నను సరిగా [illegible] [illegible] [illegible] యేసు క్రీస్తు [illegible] [illegible] మహాత్ముడు [illegible] గాంధీజీ [illegible] పూర్ణ స్వరాజ్య ఉద్యమము [illegible] మరణము [illegible] గాంధీజీకి సంపూర్ణ విజయము [illegible] ఇట్టి నాయకుడు యింతవరకు యెన్నడు సారి మాత్రమే ప్రపంచమునందు ఉదయించెను. అపుడు నేను నిజమూర్తుడు యేసుక్రీస్తుగా పిలిచిరి. నేను గాంధీజీగా పిలచెదను.

[illegible] లో బ్రహ్మా మహాసంగ్రామము నందు బ్రిటిషు వారికి తోడ్పడుటకు భారతదేశము [illegible] రాజభక్తితో గాంధీజీ రణరంగమునకు వచ్చెను.

౧౯౨౦ లో అసహాయోద్యమమును ప్రారంభించి స్వరాజ్యపతాకమును లేవనెత్తెనుగాని [illegible] స్వాతంత్ర్యము కలుగగానే [illegible] ఫలవించె [illegible] గాంధీజీ అటుల విరమించదలచుకొనలేదు ప్రజలవలన దౌర్జన్యము కలిగిన ప్రభుత్వమువలన దౌర్జన్యము కలిగినను గూడ లెక్క చేయకుండ పూర్ణ స్వరాజ్యము లభించువరకును సత్యాగ్రహమును [illegible] చుటకే ౧౯౩౦ లో గాంధీజీ [illegible] అని హాల్మ్సుగారు నుడివిరి. [క్రిసెంట్]

కావలెను

తెనుగు చక్కగా కంపోజు చేయ గల కంపాజిటర్లు కావలయును. వెంటనే వివరము లకై ఈక్రింది విలాసమునకు వ్రాయుడు.

గోలకొండ ముద్రాక్షరశాల,
త్రూపు బజారు,
హైద్రాబాదు దక్కన్

వైష్ణవులకు ముఖ్య పారాయణ గ్రంథము

కృష్ణాగండలవారి సంస్కృతశ్లోకముతో శ్రీ శ్రీ శ్రీ వాసుదేవానందసరస్వతీ స్వాములుగారు రచించియున్నారు

ఇది ప్రాచీన గ్రంథము

ఈ శ్లోకములను మేము అచ్చువేయించియున్నారము. వీనికి తెనుగు పద్యముల తర్జుమాను [illegible] చేయించి యున్నాము. సుప్రసిద్ధ పండితులును ఆంధ్రభాషా నిపుణులును నగుబ్రహ్మశ్రీ [illegible] సూర్యనారాయణ శాస్త్రులవారు ఈ పద్యములను రచించినారు. శ్లోకములును పద్యములును [illegible] మా [illegible] నాము

కొలది ప్రతులు మాత్రమే

వెల. [illegible]

[illegible] వెంటనే ౦_౩_౦ టపా టికెట్లు (స్టాంపులు) పంపిన వారికి గ్రంథము వి. పి. ద్వారా పంపబడును.

గోలకొండ పత్రికా కార్యాలయము
త్రూపుబజారు దక్షిణ హైద్రాబాదు

మీకు సౌఖ్యము కావలెనా?

ఈ ప్రపంచములో ప్రతి మానవుడును సంతోషముగ నుండవలెనని కోరుకొను చుండును నిజము గా సౌఖ్యమును పొందవలెనంటే మనము ఆరోగ్యముగా నుండవలెను. అట్టి ఆరోగ్యమునకై

ఆతంక నిగ్రహ మాత్రలు

వాడుడు వేనవేలు ప్రజలుకూడి సౌఖ్యము ననుభవించు చున్నారు. ఒకసారి వాడి చూచినగాని మీకు బోధపడదు. ౩౨ మాత్రలుగల డబ్బి ౧కి రు ౧_౦_౦ వివరములకు ఉచితముగా పంపబడు మా పుస్తకమును [illegible] చూడుడు

దొరుకువారు:—

ఆతంక నిగ్రహ ఫార్మసీ
[illegible] మద్రాసు,
ఏజంటు:— N. పద్మ[illegible],
[illegible]

[illegible] బుక్కు డిపో

గృహలక్ష్మీ [illegible]	౬_12_0
సమదర్శిని అర్ధవారిపత్రిక సం॥చందా	5_15_0
కృష్ణా పత్రిక [illegible] చందా	6_12_0
[illegible] వైద్య వస్తుగుణ దీపిక.	2_8_0
[illegible] శాస్త్రము.	7_8_0
నిత్యానుసంధానము టీకాతాత్పర్యము.	5_2_0
[illegible]	1_0_0
ఆత్మకథ మహాత్మా గాంధిగారిజీవితము	1_4_0
ఆంధ్ర [illegible], ముద్రిత	
ముద్రిత గ్రంథముల పట్టిక	3_12_0

ఇంకను ఇంగ్లీషు ఉర్దు, [illegible] పుస్తకములును, సమస్త గ్రంథములును దొరుకును పుస్తకములను వి. పి. గా పంపగోరువారు సగము [illegible] ముందుగా మనియార్డరు ద్వారా పంపవలయును. పుస్తకములను వ్రాయువారు [illegible] వ్రాయవలయును.

నా [illegible] వర్మ అండు కో
566 [illegible], [illegible] దగ్గర
హైదరాబాదు (దక్కన్)

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా

లిమిటెడు

హెడ్ ఆఫీసు:— బొంబాయి

ఇండియాయందలి ప్రతి ముఖ్య పట్టణములలో [illegible]

స్థానిక శాఖలు:— హైద్రాబాదు, సికింద్రాబాదు

కర్రెంటు డిపాజిట్స్:— లెక్కలు కల్దారు. రూపాయలలోను హాలీ రొక్కములయందును [illegible] యున్నవి. చెల్లుబడి మరియు [illegible] యుక్తమగును. ఎవరైనను రెండు నాణెములయందును లెక్కలుంచు [illegible] వచ్చును.

సేవింగ్సు బ్యాంకు డిపాజిట్స్:—

లెక్కలు కల్దారు, రూపాయలయందును హాలీ రొక్కముల యందును ఉండును వడ్డీ నూటికి సంవత్సరమునకు 3½ రూపాయములివ్వబడును. చెల్లుబడి మొత్తమునకు సం॥నకు నూటికి 4 రూ॥ వడ్డీ ఎవరైనా రెండు నాణెముల యందును లెక్కలుంచుకొనవచ్చును.

ఫిక్సెడ్ డిపాజిట్స్:—

నిలువ బెట్టబోవు మొత్తములు ఎప్పటికైనను లేక కొంతకాలమైనను నుంచుటకైనను ఉంచుకొనబడును. ఇవి రెండు విధముల నాణెముల యందుండవచ్చును. వీని వడ్డీ బాకతులు కంపెనికి వ్రాసి తెలుసుకొనవచ్చును.

లోన్సు, ఓవర్ డ్రాఫ్ట్స్, క్యాష్ క్రెడిట్లు:—

తగిన జమానతు మీద అందరికి తగిన వడ్డీ ప్రకారమివ్వబడును.

స్టర్లింగ్ డ్రాఫ్ట్స్ టెలిగ్రాఫిక్ ట్రాన్స్‌ఫర్స్:

నేరుగా హైద్రాబాదు నుండి యివ్వబడును.

[illegible]: 10 [illegible] లేక 5 [illegible] బరువు కలవి [illegible] [illegible] అమ్మబడును

[illegible]: ముద్ర వేసిన పంపిన [illegible] జవాహరీలును [illegible] నుంచుట కొరకు ఒప్పుకొనబడును. వాని మీద వడ్డీ రాబట్టబడును.

ప్రతి [illegible] బ్యాంకు [illegible] విరువబడును

కాలేరు క్రిష్టయ్య అండు బ్రదర్సు

శ్రీ క్రిష్ణా సాపు ఫ్యాక్టరీ
సికింద్రాబాదు

సబ్బులు స్వదేశీ సబ్బులు!! సబ్బులు.

నిజాము రాష్ట్రమందు తయారగు సబ్బులు. స్వదేశ పరిశ్రమలను ప్రోత్సాహ పరచుడు [illegible], [illegible], మురికి పోవుట [illegible]. విదేశీ సబ్బులను మించినవి.

[illegible]

[illegible] నిష్టు [illegible], [illegible], [illegible], [illegible], [illegible], [illegible], పదార్థములు, మొదలగు సామానులు దొరకును.

Caler Kristayya & Sons

క్రొత్త విత్తనములు

పలు విధములైన కూరగాయల పుష్ప విత్తనము లమ్మబడును మరియు తోటల గురించి సలహా నిచ్చెదము. ధరల పట్టిక ఉచితముగా పంపబడును

ఎం. ఆర్. సిద్దరామయ్య ఎఫ్. ఆర్. ఎచ్. ఎస్.
(లండన్) తోట వ్యవసాయ నిపుణుడు.
ది. పాయినీరు హార్టికల్చరల్, ఇనిస్టిట్యూట్
౧౨, [illegible] పెద్ద పోలీసు స్టేషన్

గోలకొండ పవర్ ప్రెస్సు

క్రొత్త ఇంగ్లీషు టైపును మేము తెప్పించి యున్నాము. క్రొత్త ట్రేడిలు మిషనుకూడ తీసుకొని యున్నాము. కావున మా దగ్గర తెనుగు, ఇంగ్లీషు అచ్చుపనులు చాల సుందరముగా, [illegible] ముగా సకాలమునకు చేసి [illegible] డును. బ్లాకు ప్రింటింగు పనులు చేయబడును.

[illegible] పత్రికలు, లెటర్ హెడ్సు, జాబుపత్రములు, నోటీసులు, పుస్తకము పనులు చేయబడును.

మీ ఆర్డర్లు వెంటనే పంపుడు

మేనేజరు
గోలకొండ పవర్ ప్రెస్సు
త్రూపుబజారు హైద్రాబాదు దక్కన్

రాత్రింబగలు మోటారు ట్యాక్సీలు లభించును. కరీం మోటారు [illegible]
[illegible] హైద్రాబాదు స్టేషను

బ్రాహ్మణ సుదర్శన హోటలు

(Sudershan Hotel)

అఫ్జల్ గంజ్ హైద్రాబాదు

విశాలమైన గదులు, పరిశుభ్రమైన రుచికరమగు భోజనము, నగరమునకు మధ్యన, ఆఫీసులు కార్యాలయములు, [illegible], మార్కెటులు, బజారులు మొదలగునవి అందుబాటులో గలవు. ఒకసారి దర్శించిన అన్నియు విశదమౌను. [illegible], ధరలు [illegible]. వెంటనే వివరములు కనుగొనుడు.

మేనేజరు.

జెనిథ్ ద్రాక్షాసవ

[illegible]

దాక్షాసవ

Zenith Drakshasau

[illegible]

రు. ౧_౧_౦_౦ (కల్దారు)   ప్యాకింగు వీ. పి.
౧ ,, ,, ౧_౮_౦ ,, ఖర్చులు వేరు.
౪ ,, ,, ౦_౧_౦ ,,

ది జెనిథ్ కెమికల్ వర్క్సు,

(ప్రిన్సెస్ స్ట్రీటు, బొంబాయి నెం. ౨)

ఏజెంట్లు:— హరివంత్ మస్లేకర్, రెసిడెన్సి రోడు, హైద్రాబాదు దక్కన్.

గోలకొండ పత్రిక
ట్రూపు బజారు హైదరాబాదు దక్కన్.

సంవత్సరము చందా	రు.	౭-౦-౦
అర్ధ	,, ,,	౩-౧౨-౦
విడి పత్రిక		౦-౧-౪

Printed and Published by G. Ramakrishna Reddy at Golkonda Power Press, Hyderabad, Dn. Editor K. Balakrishna Reddy